


మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, సెప్టెంబర్ 28, 2023 పేజీలు :


గణేష్ నిమజ్జనానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

**-నగర మేయర్ గుండు సుధారాణి**
**-చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మేయర్,**
**-బల్దియా కమిషనర్, ఉప మేయర్,**
**-కార్పొరేటర్ లతో కలసి వినాయకున్ని నిమజ్జనం చేసిన మేయర్**

**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** గణేష్ నిమజ్జనానికి పక్కకడ్బంది ఏర్పాట్లు చేయినట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ షేక్ రిజవ్వాన్ బాషా, ఉప మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్, కార్పొరేటర్ సురేష్ జోషి లతో కలసి జిడబ్లుఎంసీ పరిదిలోని 11 వ డివిజన్ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతముగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పూర్తిగా బల్దియా ఆధ్వర్యంలో గ్రేటర్ పరిధిలోని 24 ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు ఆనవాయితీ గా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శానిటేషన్, తగినంత లైటింగ్, అప్రోచ్ రోడ్ల మరమ్మతులు మంచినీటి సౌకర్యం, బారికేడ్లు ఏర్పాటు, 24 క్రేన్ లతో పాటు ఈసారి వినూత్నంగా 2 హైడ్రాలిక్ యంత్రాల ద్వారా నేరు గా వినాయకులను నిమజ్జనం చేయడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. కమీషనర్, అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి విధులు నిర్వహించడం అభినందనీయమని, అన్ని విభాగాల అధికారులు, సమన్వయం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బల్దియా కమిషనర్, ఉప మేయర్, కార్పొరేటర్, భక్తులతో కలసి మేయర్ వినాయకున్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం, స్థానిక డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, సిఎంహెచ్ఓ డా రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు

# నేటి తరానికి స్ఫూర్తిదాయకం





**వరంగల్, సెప్టెంబర్ 27, మనం ప్రతినిధి :** కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం మట్టెవాడ జంక్షన్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన జీవితం తెలంగాణ ప్రజల కొరకే ధారపోసిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కృషి, నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా ఆనాడు మొదటి తొలి, మలి ఉద్యమాల్లో పూర్తి స్థాయిలో ముందుకు వచ్చిన వ్యక్తి మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కొండా -మిగతా 2లో

# అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర

**-జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి తరలిన గణనాథులు**
**-మండపాల వద్ద అన్నదానాలు వేయి దీపోత్సవాలు**
**-భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు**





**జనగామ, సెప్టెంబర్ 27, మనం ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమం కనుల విందుగా జరిగింది. తొమ్మిది రోజులుగా పూజించిన గణనాధునికి జిల్లా ప్రజలు భక్తులు వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరిన గణనాథులకు చౌరస్తాలో బిజెపి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు వీడుకోలు పలికారు. జనగామ జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించి అన్నదాన ప్రసాదాలు అందించారు. అనంతరం స్వామి వారి వద్ద తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలం వేయగా విజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు 17 వేల రూపాయలకు దక్కించుకున్నారు. జిఎంఆర్ కాలనీలో వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన కలశంను వేలం వేయగా సురేష్ రెడ్డి విద్యలు దక్కించుకున్నారు. వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద -మిగతా 2లో

నియోజకవర్గ అభివృద్దే

# ప్రధాన లక్ష్యం

**-గతంలో ఎన్నడూ లేని విదంగా డివిజన్లలో అభివృద్ధి పనులు**
**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరూరి**



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోనీ డివిజన్ల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ పరిధిలోని భీమారం, కోమటిపల్లి తోపాటు పలు కాలనీలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న -మిగతా 2లో

## ఆత్మీయ కలయిక ....



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** రిటైర్డ్ డిఈ, సీనియర్ నాయకులు బస్వరాజు పెద్ద కుమార్ నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తేనీటి విందుకు హాజరై ఆత్మీయంగా కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బస్వరాజు చిన్న కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, డాక్టర్ నర్సింగ రావు తదితరులు ఉన్నారు

## డప్పు చప్పుల్ల మధ్య గణేషుని నిమజ్జనం



**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాదుని నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుల్లు అంగరంగ వైభవంగా వేడుకగా గణనాదున్ని నిమజ్జనానికి తరలించారు.

## రాజమండ్రి క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో అద్భుతమైన ఆరాధన సేవలు

**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** రాజమండ్రి క్రైస్ట్ వర్షిప్ సెంటర్ లో అద్భుతమైన ఆరాధన సేవలు జరిగాయి. అ ఆరాధనలో అధిక సంఖ్యలో విశ్వాసులు, ప్రజలు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర





**మొదటి పేజీ తరువాయి...**వేయి దీపోత్సవాల కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామ చెరువులో నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా నిమజ్జనం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడుగడుగున భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నిమజ్జనం చేయించారు. దీంతో జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేసి స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం





**మొదటి పేజీ తరువాయి...** సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకుఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ద్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు

## నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**మొదటి పేజీ తరువాయి....** లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ఘనంగా నిర్వహించడం రాష్ట్ర ప్రజలకు సంతోషకర మైనదని చెప్పారు. జలవిహార్ లో తెలంగాణ మలి ఉద్యమానికి కెసిఆర్ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. బాపూజీ ఒక ప్రాంతానికి కులానికి సంబంధించిన వ్యక్తి కాదని యావత్ తెలంగాణ రాష్ట్రానికి తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఒక పార్కులో బాపూజీ నిలివెత్తు విగ్రహాన్ని, కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారిని ఏ పుష్పలత, సిహెచ్ఓ రమేష్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం సురేందర్, చిప్పా వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి సన్నిధిలో పూజలు



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామం లోని పద్మశాలి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని దర్శించుకున్న మాజీ మండల జాగృతి అధ్యక్షురాలు పెన్నింటి కావ్యశ్రీ రెడ్డి చిన్నరామంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ పెన్నింటి బాపురెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు రమేష్, వార్డు మెంబర్ బొమ్మ నరసింహులు, కో ఆప్షన్ నెంబర్ మరిపెద్ది సుభాష్, గడిపల్లి మార్కండేయ మంగళపల్లి నాగరాజు, బొమ్మ జనార్ధన్, గుర్రపాండరి కుందెన ధనంజయ్, గుండ మహేష్, శివకృష్ణ, గోపాల్ నగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం




**నర్మెట్ట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** అంగన్వాడీలు పౌష్టికార కేంద్రాలు అందించే తినుబండారాలతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణీలు బాలింతలు పిల్ల తల్లులు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ జి సునీత దేవి అన్నారు. పోషక మాసవాల్లో భాగంగా వెల్దండలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు, సీమంతాలు నిర్వహించి మహిళలకు పలు సూచనలు చేశారు. శిశువుకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పిల్ల తల్లులు పోషక విలువలు గల కాయకురలను తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగి రెడ్డి, వంగ రవి, వార్డు సభ్యురాలు జ్యోతి, సరిత, అమృత, అంగన్వాడీ టీచర్లు ప్రమీల, కృష్ణవేణి, నాగమణి, అరుణ, విజయ, శాంత, మంజుల, ఆశాలు పద్మా, రజిత, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో బీజేపీ అధికారంలోనికి రావటం ఖాయం



**లింగాల ఘణపురం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం ఖాయం అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బూత్ సంపర్క్ అభియాన్ ప్రవాస్ యోజనలో భాగంగా మండలంలోని గౌడ సంఘంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమ ద్రోహి కడియం శ్రీహరి బిజెపి పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు గొరిగే సంపత్, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గంగమ్మ చెంతకు గణపయ్య

### బహుమతులు అందజేసిన సర్పంచ్ కమలాకర్ రెడ్డి,



**నర్మెట్ట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** మండల కేంద్రములతో పాటు పలు గ్రామాలలో నవరాత్రులు పూజలందుకున్న గణపయ్య పలు రకాల పండ్లు పూలతో అన్నదాన కార్యక్రమం, పూజలు అందుకున్న గణనాథుడు బుధవారం గంగమ్మ చెంతకు మేళతాళాల మధ్యలో ఊరేగింపుగా వెళుతుండగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కాగా నర్మెట్ట లోని పవర్ రేంజర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా లడ్డు, సైకిల్ లక్కీ డ్రా ను సర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఎస్సై గైకాడి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించగా గడ్డం సురేష్ కుమారుడు సహాసు క్రమ సంఖ్య 23 కలవారికి బహుమతి అందజేయడం జరిగింది. పవర్ రేంజర్ యూత్ అధ్యక్షుడు గొట్టె రాజశేఖర్, కార్యదర్శి అరుణ్ కుమార్, యూత్ సభ్యులు గోపగోని శివ, అవినాష్, మహేందర్, ప్రకాష్, శేఖర్, వెంకటేష్, గోపుకొని రాకేష్, శ్రీనివాస్, రమేష్, రాజేష్, విక్రమ్, రాకేష్, బాలకృష్ణ, ప్రశాంత్, ప్రవీణ్, రామకృష్ణ, ప్రకాష్, కుమార్, వార్డు సభ్యులు కుమార్, పొన్న బాలకృష్ణ, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం





### -నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి
### -అభివృద్ధి చేసి చూపిస్తా
### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** రానున్న శాసనసభ ఎన్నికలలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గము నుండి అసెంబ్లీకి నన్ను ఆశీర్వదించి పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ సింగపురం ఇందిరా అన్నారుబుధవారం మండలంలోని నమిలికొండ గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఓరగబెట్టింది ఏమీ లేదని ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రజలలో ఉంటూ కష్టసుఖాలలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నదని ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, వీరందరూ పేద ప్రజల కోసం నిత్యం దళితుల బీసీ వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని అలాంటి వారిని చేయూతనియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసమే రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మనము ఈ నియోజకవర్గంలో శాసనసభ స్థానాన్ని గెలిచి ఆయనకు బహుమతిగా అందియాల్సిన అవసరం ఉందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపికైన అభ్యర్థి పగటి కలలు కంటున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా ఏమిటో ప్రజలు చూపిస్తారని తిరిగే వాళ్ళందరూ నీకు ఓట్లు వేస్తారనుకోవడం భ్రమ పడాల్సిందేనని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కంచుకోట అని గత నాయకులు గుర్తుపెట్టుకోవాలని వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ముఖ్యంగా దళిత ముఖ్యమంత్రిని మాట మరచి ఉన్న దళితులకు ఉపముఖ్యమంత్రి పదవిని తీసేసి ప్రతి సభలలో మంత్రులు ఎమ్మెల్యేలు చెబుతున్న వాగ్దానాలన్నీ పాత రికార్డు లేనని అక్కడ కేసీఆర్ బటన్ నొక్కి చెప్పినవన్నీ ఇక్కడ నాయకుడు చెబుతున్నారని అవన్నీ సాధ్యం చేయలేని ముఖ్యమంత్రి మరొకసారి ఈ రాష్ట్ర ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకొని వస్తారంటూ ఆమె తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గంలో ఒక మహిళగా మీ ముందుకు వస్తున్నాను ఆదరించండి మాది రాజకీయ కుటుంబం మా నాన్న కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా పనిచేశారు అందుకోసమే ఆయన అడుగుజాడలో నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను ఆయన చనిపోయే ముందు కూడా నన్ను రాజకీయాల్లోకి వెళ్ళమని చెప్పాడు అందుకోసమే ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసమే పని చేయుట కోసం నేను మీ వద్దకు వస్తున్నానని తప్ప ఎటువంటి దురుద్దేశం లేదని వారన్నారు. ఈ సమావేశంలో పలువురు నమిలిగొండ గ్రామానికి చెందిన నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు .

# కిరాణ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



**నెక్కొండ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ఈదునూరి మాలాతి వెంకన్న దంపతులు నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి కిరాణం జనరల్ స్టోర్ ను జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న బుధవారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నెక్కొండ పట్టణంలో పలు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ తోపాటు నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని నరాయయ్య, జడ్పీటిసి లావుడ్య సరోజన హరికిషన్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, రామాలయ కమిటీ చైర్మన్ పొడిషెట్టి సత్యం, రావుల భాస్కర్ రెడ్డి, కారింగుల సురేష్, ఈదునూరి రమేష్, బిఆర్ఎస్ టౌన్ పార్టీ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు, మైదం రాజు, ఈదునూరి శ్రీనాథ్, సింగం అరుణ్, పోలిశెట్టి చరణ్, మార్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేషుని లడ్డు 35 వేలకు కైవసం చేసుకున్న ఇస్లావత్ రామకృష్ణ



**నర్మెట్ట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** నర్మెట్ట మండలంలోని రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గణేషుని లడ్డు వేలం నిర్వహించారు. ఈ లడ్డు ను 35 వేల రూపాయలకు ఇస్లావత్ రామకృష్ణ కైవసం చేసుకున్నారు

## నిమజ్జనానికి కదిలిన గణనాథుడు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** అంగరంగ వైభవంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడిలోకి చేరిపోయాడు. గణపతి పప్పా మోరియా అనే నిదానంతో మారు మోగిన ఊరు వాడ చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి  కోరికలు నెరవేరేలా చూడు స్వామి అంటూ మొక్కులు మొక్కి. డీజే పాటలతో,డప్పు చప్పులు, మేల తాళాలు టపాసులతో నిమజ్జనానికి బొజ్జ గణపయ్యను తరలించారు..

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరూరి



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 27, మన న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ కోమటిపల్లి, భీమారం గ్రామాలకు చెందిన గౌడ ,బలిజ, యాదవ, మున్నూరు ,కాపు,  ఎస్సీ కుల సంఘాలు  బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు 55వ డివిజన్ ప్రెసిడెంట్  అటి కం రవీందర్ గౌడ్ , ఎర్రగడ్డ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమర్జన వేళ స్టెప్స్ వేసిన సిపి ఏవి రంగనాథ్





**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని తన తన క్యాంప్ కార్యాలయంలో నవరాత్రులు పూజలందుకొని, నిమజ్జనకై తన ఇంటి నుండి గణేష్ ప్రతిమను శోభయాత్రగా తరలిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ క్యాంప్ కార్యాలయము సిబ్బందితో కలిసి హుషారుగా స్టెప్స్ వేస్తూ డ్యాన్స్ చేశారు. కమిషనర్ తోపాటు పోలీస్ సిబ్బంది వేసిన స్టెప్స్ పలువురిని ఆకట్టుకుంది.

# వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి రేసులో పోటాపోటీ









**-టికెట్ నాదంటే నాదే**

**ఆశావాహుల దీమ**

**-స్క్రీనింగ్ కమిటీకి**

**నలుగురు అభ్యర్థుల పేర్లు.**

**-బందెల రాజభద్రయ్య**

**ముందు వరసలో**

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేసులో పోటాపోటీగా నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ నలుగురు అభ్యర్థుల పేర్లు పిసిసి స్క్రీనింగ్ కమిటీకి పంపించినట్లు సమాచారం. నలుగురు అభ్యర్థులలో బందెల రాజభద్రయ్య, ఆర్కే నాగరాజు, సిరిసిల్ల రాజయ్య, నామిండ్ల శ్రీనివాస్ పేర్లను స్క్రీనింగ్ కంటికి పంపించినట్లు సమాచారం. ఈ నలుగురిలో ప్రధానంగా బందెల రాజభద్రయ్య ముందు వరుసలో ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. రాజభద్రయ్యకు పార్టీలో ఉన్న పెద్దల అండదండలు కలిసి వచ్చే విధంగా ఉన్నాయి. మాల సామాజిక వర్గానికి చెందిన బందెల రాజభద్రయ్య కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా గత 30 సంవత్సరాలుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఎస్సీ విభాగం) ఉపాధ్యక్షులుగా ఎదిగారు. దీంతో కాంగ్రెస్ పార్టీ లో బందెల రాజభద్రయ్యకు పార్టీ అగ్ర నాయకుల అన్నదండలు పుష్కలంగా ఉన్నట్లు అవగతం అవుతుంది. రాజభద్రయ్య హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన వ్యక్తిగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు కార్యకర్తలకు సుపరిచితుడు. కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానాన్ని కార్యకర్త నుండి మొదలుపెట్టి అంచలంచలుగా యూత్ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, హసన్‌పర్తి మండల పెంబర్తి గ్రామం ఎంపీటీసీ ఎన్నికై, ప్రస్తుతం ఎస్సీ సెల్ కన్వీనర్, టిపిసిసి (ఎస్సీ విభాగం) ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018 లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ రేసులో ఉండి గట్టి ప్రయత్నం చేశారు. అలయన్స్ లో భాగంగా హై కమాండ్ తెలంగాణ జన సమితి పార్టీకి టికెట్ కేటాయించారు. ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికెట్ కేసులో తన వానిని బలంగా వినిపిస్తున్నారు. ఎలాగైనా ఎమ్మెల్యే టికెట్ సాధించాలనె పట్టుదలతో తన రాజకీయ గురువు అయిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు ఆశీస్సులతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుండి తన రాజకీయ ప్రస్తానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడుపుతూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ముందుకు వెళు_న్న బందెల రాజభద్రయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ వెంట నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వర్ధన్నపేట నియోజకవర్గ మీద జెండా ప్రతి అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయపరిశీలు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సమన్వయ కమిటీ సరైన అభ్యర్థికి టికెట్ కేటాయించాలని పలువురు కూర్చున్నారు. ఇప్పటికే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకున ఈ నలుగురు పోటాపోటీగా నియోజకవర్గంలోని మండలాలలోని, గ్రామ గ్రామాన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజల మధ్యన తిరుగుతున్నారు. టికెట్ నాదంటే నాది అని ధీమా వ్యక్తం చేస్తు క్షేత్రస్థాయిలో అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. 2009లో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఎస్సీలకు కేటాయించగా ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున కొండేటి శ్రీధర్ విజయం సాధించారు. తదనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ విజయం సాధించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసే వర్ధన్నపేట నియోజకవర్గాని ఎట్టి పరిస్థితుల్లో చేజారకుండా కైవసం చేసుకునే దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# సీనియర్ నాయకునికి చల్లా పరామర్శ



**సంగెం, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్. సీనియర్ నాయకులు కట్ల పోషయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి సోమవారం హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం ఎల్ఓసి మంజూరు చేపిస్తానన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు అదేశాంచారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు

**-తిమ్మారాయన్‌పహడ్ సెక్టార్ పరిధిలోని చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు**
**-ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, రాధ.**
**-తిమ్మారాయన్ పాడ్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు..**
**-చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు : సర్పంచ్ గరిగ సతీష్..**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** తిమ్మరాయన్‌పహాడ్ సెక్టార్ పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ పరిధిలో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గరిగ సతీష్, ఎంపీడీఓ, స్కూల్ హెడ్మాస్టర్, మెడికల్ ఆఫీసర్ లు హాజరై మాట్లాడుతూ తల్లి పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు తెలియజేయడం సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపుఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఫ్రాన్సిస్కా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, తల్లులో పిల్లలు పాల్గొన్నారుడ్ సెక్టార్ పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ పరిధిలో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గరిగ సతీష్, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ లు హాజరై మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే, బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు తెలియజేయడం సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపుఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఫ్రాన్సిస్కా, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లులో పిల్లలు పాల్గొన్నారు

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

**-కొండ లక్ష్మణ్ బాపూజీ**
**-నగర మేయర్ గుండు సుధారాణి**
**-పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మేయర్ దంపతులు**



**వరంగల్ మట్టెవాడ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ బడుగు బలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమం లో చురుకైన పాత్ర పోషించిన స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కొత్తవాడ జంక్షన్ వద్ద గల బాపూజీ విగ్రహానికి నగర మేయర్ గుండు సుధారాణి – ప్రభాకర్ దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, కొండా లక్ష్మణ్ బాబుజి తెలంగాణ కు అందించిన సేవలను చేసిన త్యాగాలను మేయర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం నాటి తరాన్ని ఎంతో ప్రభావితం చేసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ బాపూజీ ఆశయ సాధనకోసం కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తూ తున్నారని, ప్రధానంగా చేనేత కార్మికుల కోసం అనేక పథకాలు తీసుకొచ్చారని, గతంలో ఎన్నడూ లేని విధంగా హెల్త్ కార్డ్ లు అందజేశారని, వారి బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెల పెన్షన్ అందేలా చేశారని, స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగుతామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయనకు నివాళి అర్పిస్తున్నదని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడేపు రవీందర్, కో – ఆర్డినేటర్ వోడ్నాల నరేందర్, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గోరంటాల రాజు, విద్యా విభాగం కార్యదర్శి చందర్ బాబు, సంఘం అధ్యక్షులు కొలిపాక మధనయ్య, తోపాటు స్థానిక నేతలు కట్కం విజయ్, ఎలుగం పెద్ద భద్రయ్య, ఎలుగం చిన్న కొమురయ్య, జోగు చంద్రశేఖర్, అడిగాపుల సంపత్, కూరపాటి సంపత్ పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య





**-చిన్నవడ్డేపల్లి చెరువులో గణపయ్యను నిమ్మజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు**

**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** అంగరంగ వైభవంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడిలోకి చేరే సమయం ఆసన్నమైన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువులో మొదటి గణనాథుని నిమజ్జనం చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడుని గత పది సంవత్సరాలుగా ఆనవాయితీగా తాను ఈ చిన్న వడ్డేపల్లి చెరువులో మొదట నిమజ్జనం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలు చేసి గణనాథుడు నిమజ్జనం చేసి ఆ గణపయ్య ఆశీస్సులు పొందుతారని ఈ నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్, ట్రాఫిక్,విద్యుత్తు, జిడబ్ల్యూఎంసీ, అన్ని శాఖల అధికారులను సమన్వయపరుస్తూ నిమజ్జన ఏర్పాట్లు చూడడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు 800 పైచిలుకు గణనాథులు కొలువు తీరాయని నగరంలోని యువత, పిల్లలు పెద్ద ఎత్తున ఈ ఏడాది గణనాథులను ఏర్పాటు చేయడం జరిగిందని వారందరూ నేడు భక్తిశ్రద్ధలతో ఆ గణపయ్యను నిమజ్జనం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



తాను ప్రతి సంవత్సరంలాగే నియోజకవర్గంలో కొలువుదీరిన గణనాథుని మండపాలకు తన వంతు భక్తిగా చందాను అందించానని ఎమ్మెల్యే తెలిపారు. ఆ గణపయ్య ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వన వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతామని రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలపై ఆ గణనాధుని ఆశీర్వాదాలు మెండుగా ఉండి ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ గణనాధునిని ఎమ్మెల్యే కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి డివిజన్ అధ్యక్షుడు సోళ రాజు, స్థానిక పెద్దలు అధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# క్యాంపు కార్యాలయంలో గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా బుధవారం నిమజ్జనం సందర్బంగా శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేస్తా





## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** కొండా లక్ష్మన్ బాపూజీ 108 జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడ జంక్షన్ వద్దనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, మాజీ జెడ్పీ చైర్మెన్ సాంబారి సమ్మారావు తో కలిసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నాటి తరానికి ఎంత స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం మనకందరికీ గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏనలేని పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గుర్తుగా ముఖ్యమంత్రి కేసీఆర్ జలవిహార్లో వారి క్యాంస విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమంలో బాపూజీ కార్యాలయాన్ని ఉద్యమం కోసం అందించారని అలాంటి గొప్ప వ్యక్తిని గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు. బాపూజీ ఒక ప్రాంతానికి కులానికి సంబంధించిన వ్యక్తి కాదని యావత్తు తెలంగాణకు ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ కోసం రాజకీయాలను పక్కనపెట్టి తనకున్న పదవులు తృణపాయంగా వదిలేసి తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడన్నారు. రాబోయే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిలోపు కనీవిని ఎరుగని రీతిలో నియోజకవర్గంలోని మెయిన్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని వారి త్యాగాలను వారు చేసిన సేవలను చిరస్మరణీయంగా నిలిపే విధంగా తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేసిన చోట ఒక పార్కు, కమ్యూనిటీ హాల్ సైతం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి సత్యనారాయణ, ఆర్టిఏ మెంబర్ గోరంట్ల మనోహర్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, బొల్లు సతీష్, మదనయ్య, పాక సుధాకర్, బేతి అశోక్, పద్మశాలి పెద్దలు, ముఖ్య నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీరా కేఫ్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

**-గీత కార్పొరేషన్ ద్వారా నిర్వహించాలి**
**-25 కోట్ల రూపాయలను నీరా అభివృద్ధికి కేటాయించాలి**
**-గీత కార్మికుల ఉపాధిని మెరుగుపరచాలి**
**-జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్య**




**కాజీపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** నీరా కేఫ్ బిడ్డింగ్ వేయడం ఉపసంహరించుకోవాలని, టాడి కార్పొరేషన్ ద్వారా నిర్వహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం, ఇతర సంస్థలు, సంఘాలు గత అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన ఫలితంగా 28-10- 2019న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరా పాలసీ తీసుకువచ్చిందని తెలిపారు. జిఓఎంఎస్ నెంబరు 116 విడుదల చేసిందని గౌడ, ఈడిగ కులం వారు మాత్రమే నీరా తీయడము, సేకరణ, అమ్మకాలు చేయాలని దీనిలో ప్రకటించిందని తెలిపారు. 25 కోట్లు నీరా కోసం బడ్జెట్ కేటాయించింది.దీనితో నెక్లెస్ రోడ్ లో నీరాకేఫ్ నిర్మాణం చేపట్టిందని, రంగారెడ్డి జిల్లా ముద్విన్, సంగారెడ్డి జిల్లా మునిపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేల్, నందనం నుండి నీరా సేకరణ చేయాలని నిర్ణయించగా, నందనములో మిషనరీ ఏర్పాటు చేసి అక్కడ బై ప్రొడక్ట్స్ తయారు చేయాలని నిర్ణయించారని తెలిపారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ముద్విన్, చారుగొండ, చరికొండ, నాగిళ్ల గ్రామాల నుండి ఒక ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నీరా సేకరణ జరుగుతుందని ప్రారంభంలో నీరా కేఫ్ లో అమ్మకాలు బాగా జరిగాయని, ఇప్పుడు వర్షాకాలం కావడంతో అమ్మకాలు కొంత తగ్గాయన్నారు. అందరికీ అందుబాటులో నీరా లేకపోవడంతో కూడా అమ్మకాలు తగ్గాయి. తాగాలనే కోరిక ఉన్నప్పటికీ దూరం ప్రయాణం చేయాల్సి వస్తుంది కాబట్టి అక్కడికి వెళ్లలేక పోతున్నారన్నారు. ఎక్కువ సెంటర్స్ లలో అమ్మితే అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని ప్రస్తుతం లాభాల దిశలోనే ఈ కేఫ్ నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో దీని నిర్వహణ టూరిజం శాఖకు అప్పగించిందని, మాకు టాడి కార్పొరేషన్ ఉండగా దానికి ఇవ్వడం ఎందుకు కార్పొరేషన్ ద్వారానే నడపాలని సంఘం అప్పుడు అభిప్రాయపడిందని తెలిపారు. టూరిజం శాఖ అయితే దానికి అన్ని జిల్లాలలో హోటల్స్,ఇతర పర్యాటక కేంద్రాలు ఉంటాయి కాబట్టి మార్కెటింగ్ బాగా ఉంటుందని వారు అన్నారు. మేము అప్పుడు అంగీకరించాము. ప్రారంభమై ఐదు నెలలు కాకముందే నీరా కేఫ్ బిడ్డింగ్ కు (టెండర్) టూరిజం శాఖ నోటీసు ఇచ్చింది. సంవత్సరానికి 12 లక్షలకు పైగా ఎవరు ఎక్కువ బిడ్ (టెండర్) వేస్తే వారికి దీనిని అప్పగిస్తారని తెలిపారు. ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు పామ్, నీరా, బెల్లం తదితర బై ప్రొడక్ట్స్ పేరుతో రిజిస్టర్ చేసుకున్న మ్యాక్స్ సొసైటీలు దీనిని నడప వచ్చు అని చెప్పింది.ప్రైవేటు సంస్థలు లాభాల కోసమే చూస్తారు, నష్టం వస్తే వదిలిపెట్టి వెళ్తారు. గీత కార్మికులకు ఉపాధి పెంచాలనే ఆలోచన వాళ్లకు ఉండదు. అందుకని మాకు టాడి కార్పొరేషన్ ఉన్నది, దానికి ఒక ఎండి, చైర్మన్, 8 మంది ఉద్యోగులు, ఆఫీసు ఉన్నది. వీరికి వేరే పని ఏమీ లేదు. గీత కార్మికుల సంక్షేమం తప్ప. కార్పొరేషన్ లక్ష్యం గీత కార్మికులకు ఉపాధి కల్పించడం, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం, లాభాలు వస్తే మళ్లీ తిరిగి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెడుతుంది.నష్టాలు వచ్చినా వదిలి పెట్టకుండా కొనసాగిస్తుంది. అందుకని టెండర్ విధానం రద్దుచేసి టాడి కార్పొరేషన్ కి అప్పగించి గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం కోసం కృషి చేయాలని కల్లు గీత కార్మిక సంఘం అభిప్రాయపడుతుందని తెలిపారు.

## లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిమజ్జనం సందర్భంగా ఏఎస్ఎం కళాశాల, 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్లబ్ హౌస్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం సందర్భంగా 'ఓ' సిటీలోని క్లబ్ హౌస్ లో కొలువుదీరిన గణనాధునికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వినాయక లడ్డు వేలాన్ని ప్రారంభించారు



## లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**వరంగల్ శివనగర్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 24 న్యూస్ తెలుగు ఛానల్ లోగో ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 న్యూస్ తెలుగు ఛానల్ అంచెలు అంచెలుగా ఎదుగుతూ ప్రజలు మన్నలును పొందుతు ఛానల్ ప్రజల ప్రక్షాన పని చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కలకొట్ల కళ్యాణ్, అరేల్లి కృష్ణ ప్రసాద్, కంజర్ల భాస్కర్ తదితరులు రిపోర్టర్లు పాల్గొన్నారు

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



**నర్సంపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు హరీష్ రావు చేతుల మీదుగా "నర్సంపేట మెడికల్ కళాశాల నిర్మాణం కొరకు శంకు స్థాపన" కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపోరాటాలే సిపిఐ ధ్యేయం

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి**




**కాజీపేట, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** హనుమకొండ కాజీపేటలోని రాంపూర్ గ్రామంలో సిపిఐ మండల సమితి సమావేశం మునగాల బిక్షపతి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ,సమ సమాజ స్థాపన కోసం అన్ని వర్గాల శ్రేయస్సుకోసం దేశ స్వాతంత్రంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సిపిఐ దేశంలో ప్రజలను వెట్టిచాకిరి నుండి భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా, దున్నేవానికి భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. పటేల్, పట్వారి, జమీందారుల అరాచకాలకు వ్యతిరేకంగా గ్రామ, గ్రామాలను విముక్తిని చేసిందని, దశాబ్దాల చరిత్ర గల భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో అనేక ఆటుపోట్ల గురయినా ప్రజా సంఘాలు, పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించేది భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ప్రజా ఉద్యమాల చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్ర ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని, రాజకీయాలకు దూరంగా ఉంటున్న విద్యార్థుల యువకులు కమ్యూనిస్టు పార్టీలో ప్రజాసంఘాలలో చేరి ఈ దేశాన్ని కాపాడేందుకు తమ వంతు పాత్ర పోషించాలని అయన విజ్ఞప్తి చేశారు. అనేక త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులను, కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ప్రజలకు కోరారు.దేశ స్వతంత్రం వచ్చి అనేక దశాబ్దాలు గడుస్తున్నా దారిద్రంలో సుమారు 40 కోట్ల మంది ఇంకా జీవించడం బాధాకరమని, పేదవానికి విద్యా, వైద్యం, కూడు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు అందించాలని జీవన జీవనోపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుట కోసం ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడేందుకు సిపిఐ కార్యకర్తలు తీవ్రమైన కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మాలోతు శంకర్ నాయక్, రాస మల్ల దీన, బొట్టు బిక్షపతి మునగల స్వామి, సుమన్, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్, అధ్యక్షులు, బత్తిని సుదర్శన్ గౌడ్**



**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** ఫార్మసిస్టుల సమస్యలు గత 35 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వాలు పరిష్కరించలేదు. మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారు. కలలు గన్న ఆరోగ్య తెలంగాణ లక్ష్యం త్వరలోనే నెరవేరబోతుందని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయనేది జగమెరిగిన సత్యం. వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధి కొరకు ప్రభుత్వము అహర్నిశలు కృషి చేస్తుంది. ముఖ్యంగా అన్ని జిల్లాల్లో నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది.తేది. 25.09.2023 రోజున ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా 310 మంది ఫార్మసిస్టులను రెగ్యులర్ చేసినందుకు మా రాష్ట్ర కమిటీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ద్వారా మా యొక్క ముఖ్యమైన సమస్యలు మంత్రికి తెలియజేస్తున్నామని, ప్రధాన సమస్యలు : 1. ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చుట గురించి (ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా, మన డిపార్ట్మెంట్ లో కుడా ఎన్ఎంఏ, ఆప్తా అసిస్టెంట్, వారికీ మార్చిన విధంగా), 2. ప్రతి ఫార్మసిస్ట్ కి అతడి సర్వీస్ లో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇప్పించుట గురించి, ( 35 సం.లు సర్వీస్ చేసినా కుడా ఒక్క ప్రమోషన్ రాకుండానే రిటైర్ అవుచున్నాము సార్. ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన విదంగా మీరూ ఇవ్వండి సార్), 3. రేషనలైజేషన్ జిఓఎంఎస్ నెం. 142 లో సవరణలు చేసి ఫార్మసీ చట్టం 1948 సెక్షన్ 42, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ ఆక్ట్ 1940 ప్రకారం ప్రతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఫార్మసీ స్టోర్స్ లలో, ప్రతి జిల్లా వ్యాక్సిన్ స్టోర్లలో ఫార్మసీ సూపర్వైజర్ లను నియమించాలి. రాష్ట్రంలోని వ్యాక్సిన్ స్టోర్ లో కూడా ఫార్మసీ సూపర్వైజర్ ను నియమించాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు ఫార్మసిస్టులను నియమించాలి. పల్లె ధవాఖానా ల్లో, భస్తీ ధవాఖానాల్లో ఫార్మసిస్టులను నియమించాలి. హైదరాబాదులోని డెంటల్ ఆసుపత్రిలో ఫార్మసిస్టులను నియమించాలి. క్వాలిఫైడ్ ఇన్ సర్వీస్ ఫార్మసిస్టులను డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్మెంట్లోని నియామాకాల్లో, డైటీషియన్ పోస్టులో 30 శాతం కోటా కేటాయించాలి. 4. ఎన్హెచ్ఎం లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఆర్బిఎస్కె, యుపిహెచ్సి,104, ఆయుష్, ఏఆర్టి, 544 జిఓ, వివిధ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసిస్టులందరినీ రెగ్యులర్ చేయాలి లేదా100 శాతం బేసిక్ పే, డిఏ, హెచ్ఆర్ఏ ఇవ్వాలి. అలాగే జాబ్ సెక్యూరిటీ ఇవ్వాలి, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి.5. 442 అల్లోపతి లో, 308 ఆయుష్ లో ఫార్మసిస్ట్స్ పోస్టులు వేకెన్సీలు నోటిఫై చేసినారు. మొత్తం 750 పోస్టులు క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్స్ తో భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ఇప్పించగలరు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే, ఫార్మసిస్ట్ పోస్టులు భర్తీ చేయడం కుదరదు కాబట్టి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని విన్న వించు కుంటున్నాము. 6. గత 15 సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ మరియు వివిధ ఏజెన్సీల ద్వారా,, (544 జిఓ, వారధి) పనిచేస్తున్న ఫార్మసిస్టులందరినీ టర్మినేట్ చేస్తుండడం వల్ల వారితో పాటు వారి కుటుంబాలు కుడా రోడ్డున పడుతున్నాయి సార్. కరోనా సమయంలో ఫార్మసిస్ట్ ల ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్టుల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి సార్. ఖాళీగా ఉన్న పోస్టుల్లో టర్మినేట్ చేయబడిన ఫార్మసిస్టుల సేవలు వినియోగించుకుని వారి కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాలని సవినయంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాం సార్. పైన పేర్కొనబడిన సమస్యలను వెంటనే సానుకూలంగా పరిశీలించి మా ఫార్మసిస్టులకు న్యాయం చేయాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు.

## డప్పు చప్పుళ్ళ మధ్య గణేషుని నిమజ్జనం



**ఎన్సీఓస్ కాలనీ, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** ఎన్జీఓస్ కాలనీ లో మండల సమ్మయ్య ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేషున్ని ఆనందోత్సా హాల మధ్య డప్పు చప్పుళ్ళతో బుధవారం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్ రావు



**వరంగల్ కరీమాబాద్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** ఉర్సు బండ్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంత్రి దయాకర్ రావు తో కలిసి పరిశీలించి గణపయ్య విగ్రహాలను ఎమ్మెల్యే నరేందర్ గంగమ్మ ఒడిలోకి వదిలారు

## నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి



**వరంగల్, సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** ట్రై సిటీ పరిధిలో గణేష్ విగ్రహాలు నిమజ్జనం జరుగుతున్న ప్రదేశాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పోలీస్ అధికారులతో కలిసి విగ్రహాలు గంగమ్మ ఒడి లో నిమజ్జనము జరుగుతున్న తీరు తెన్నులతో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.